ప్రజాశక్తి
శుక్రవారం 29 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



శరవేగంగా భూసేకరణ : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో అవసరమైన భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ల్యాండ్ ఎక్విజేషన్పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నడికుడి-శ్రీకాళహస్తి బ్రాడ్ గేజ్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిని ఇచ్చిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. రైలు ఓవర్ బ్రిడ్జిలు రైలు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలన్నారు. బుచ్చి -దగదర్తి రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటు, గిలకపాడు , వీరయ్యపాలెంలో మంచినీటి పైపులైను అదే విధంగా వినుమురులో మంచినీటి పైపులేని ఏర్పాటుపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ కే .కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, రెవిన్యూ డివిజన్ అధికారులు పావని, అనూష, వంశీకృష్ణ ఉన్నారు.

రైతు కష్టం

రూ.400 కోట్లు దళారుల పాలు చేస్తారా..?

అన్నదాతకు ఇవ్వాల్సింది "అన్నదాత సుఖీభవ" కాదు....ప్రభుత్వాలు సాయం చేస్తాయని ఆశగా ఎదురుచూడడం అవసరం లేదు.. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తే అదే సాయం.. ప్రతేడాది ఒక్కో రైతుకు రూ.20 వేల సాయం చేసి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వం. రైతుకు మద్దతు ధర లభించకపోవడంతో ప్రతేడాది జిల్లాలో సుమారు రూ.400 నుంచి రూ.500 కోట్లు నష్టపోతున్నారు.. మరో పది రోజుల్లో పంట చేతికి వస్తున్న సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు..ప్రస్తుతం జిల్లాలో 3.50 లక్షల ఎకరాలు సాగు చేశారు. సుమారు 10 లక్షల పుట్లు వస్తాయని అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే పుట్టికి రైతు రూ.4 వేలు నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సమస్యపై నేడు రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నారు..

- -చేతికొస్తున్న వరిపంట
- -10 లక్షల పుట్లు వస్తాయని అంచనా
- -కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు విముఖత
- -నేడు రైతుల కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వాలు 'రైతు భరోసా ' 'అన్నదాత సుఖీభవ ' పేరుతో రైతులకు భిక్షమేస్తున్నారు.. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర మాత్రం ఇవ్వలేకపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా రెండో పంటకు 3.50 లక్షల సాగు చేశారు. 1010 , కెఎన్ఎం 1638, కెఎన్ఎం 733 రకాలు సాగుచేస్తున్నారు. ఒక్కో ఎకరాకు సుమారు 3.50 పుట్లు దిగుబడి వస్తుందని భావిస్తున్నారు. జిల్లా వ్యాపితంగా సుమారు 10 లక్షల పుట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఈ-క్రాప్ కింద నమోదు చేసుకోవాలని పిలుపునివ్వడంతో కేవలం 1.30 ఎకరాలకు మాత్రమే ఈ క్రాప్ చేసుకున్నారు. జిల్లా వ్యాపితంగా కౌలు రైతులు లక్ష మంది వరకు ఉన్నారని భావిస్తున్నారు. ప్రభుత్వం 33,333 మందికి కార్డులు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు కేవలం 18 వేల కార్డులు మాత్రమే ఇచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయి.

10 లక్షల పుట్లు దిగుబడి..!

ప్రభుత్వం చెబుతోన్న లెక్కల ప్రకారం ఈ సీజన్లో సుమారు 3.50 లక్షల ఎకరాల్లో సుమారు 10 లక్షల పుట్లు దిగుబడి రానుంది. గతంలో జిల్లా వ్యాపితంగా 270 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కూడా అదే స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం ఇందుకు ససేమిరా అంటుంది. మరో పది రోజుల్లో కోతలు ప్రారంభం కానున్నాయి. 1010 రకం ప్రస్తుతం రూ. 15100, కెఎన్ఎం 1638, 733 రకాలు పుట్టి రూ. 17,300 ధర పలుకుతోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మిల్లర్లు, దళారులు కాస్త మంచి ధరకి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తారు. కొనుగోలు కేంద్రాలు లేకపోతే ధళారులు చెప్పిందే రేటుగా మారుతోంది. సాధారణంగా మిల్లర్లు, దళారులు పుట్టికి రూ.4000 తక్కువ చేసి కొనుగోలు చేస్తుంటారు. ఈ సీజన్లో ప్రభుత్వం కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ లెక్కన సుమారు రూ. 400 నుంచి రూ.500 కోట్లు సీజన్లో నష్టపోతారు. ఈ విషయమై జిల్లాలోని ప్రజా ప్రతినిధులు నోరు మెదపడం లేదు. ప్రతేడాది రైతులకు సాయం చేస్తున్నా, అంతకు మూడింతలు ధర లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు మొదలు పెట్టాలని రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి...

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

తుళ్లూరు గోపాల్ , కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. మరో పది రోజుల్లో కోవూరు, బుచ్చి తదితర ప్రాంతాల్లో కోతలు మొదలు పెడు తున్నారు. ఈ క్రాప్‌తో సంబందం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి. గతంలో చేసిన విధంగా 270 కేంద్రాలు ఏర్పాటు చేస్తే, మిల్లర్లు, దళారుల నుంచి రైతులు బయటపడతారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి, ఈ సమస్యలపై నేడు కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

దువ్వూరు పాపిరెడ్డి (ఫైల్)

పిఎస్ మేనల్లుడు

పాపిరెడ్డి దుర్మణం

సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య మేనల్లుడు దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి (పాపిరెడ్డి) దుర్మణం చెందారు. జిల్లాకు చెందిన ఆయన కొంత కాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. సుందరయ్య పార్టీ నేతగా ఉండగా, పాపిరెడ్డి సిపిఎంకు గట్టి సానుభూతి పరుడుగా ఉంటున్నారు. ఒక ప్రమాదంలో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని హైదరాబాద్ తరలించారు. అమెరికా నుంచి తమ పిల్లలు వచ్చిన తరువాత అంత్యక్రియులు జరుగుతాయని తెలిసింది. పాపిరెడ్డి మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. నెల్లూరు పార్టీకి ఎంతో సహకరించారని, ఆయన కుటుంబానికి సంతాపం, సానుభూతి తెలిపారు . సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర. రాజగోపాల్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

మరో విద్యుత్ పోరాటం

విద్యుత్ భారాలను నిరసిస్తూ జిల్లా వ్యాపితంగా వామపక్షాలు నిరసన

నెల్లూరులో...

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రపంచ బ్యాంకు ఆదేశించిన దుర్మార్గమైన విద్యుత్ సంస్కరణలను ప్రభుత్వం అమలు చేయాలన్న ఆలోచనను వ్యతిరేకిస్తూ 2000 సంవత్సరం ఆగష్టు 28న వామపక్షపార్టీలు చేపట్టిన ఉద్యమం చారిత్రాత్మకంగా నిలిచిపోయిందని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ఘటనలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలకు జోహార్లు అర్పిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్తు చార్జీలు, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని, విద్యుత్తు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రక్రియ తక్షణమే నిలిపివేయాలంటూ 'ప్రతిజ్ఞా దినం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విఆర్‌సి క్రీడా మైదానం నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించి బషీరాబాగ్ ఘటనలో అమరులైన వారి పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో వామపక్ష పార్టీలు ప్రజలను కలుపుకుని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య ప్రసంగం చేశారు. విద్యుత్తు సంస్కరణలను వ్యతిరేకిస్తూ అలనాడు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన స్పందన చూపి తట్టుకోలేని అప్పటి టిడిపి ప్రభుత్వం ఆందోళనను భగ్నం చేసేందుకు పోలీసుల సహకారంతో బషీర్‌బాగ్ ప్రాంతంలో కాల్పులకు తెగబడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై విధిస్తున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయిలు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేసే క్రమంలో 2000 సంవత్సరంలో విద్యుత్తు సంస్కరణల పేరుతో విద్యుత్తు ఛార్జీల పెంపుదలకు ప్రయత్నం చేసిందన్నారు. ఈ ప్రయత్నాన్ని వామపక్షపార్టీలు, ప్రజలు విద్యుత్తు బిల్లుల తగ్గించాలని ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చారన్నారు. ఈ పోరాటానికి ప్రజల నుంచి వచ్చిన విశేష స్పందన చూసి తట్టుకోలేని ప్రభుత్వం ఆందోళన కారులను గుర్రాలతో తొక్కించడం, లాఠీలతో దాడి చేయించడం, టియర్ గ్యాస్, వాటర్ గన్లు, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడం వంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈఘటనలో ముగ్గురు ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేశారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా టిడిపి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో, ఎన్నికల్లో ఒటమి పాలు కావడం వంటి ఘటనలు వరసుగా చోటు చేసుకున్నాయన్నారు. నేడు మళ్లీ అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు చేసిన హామీలను విస్మరించి వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేస్తున్నారన్నారు. దీంతో మరోవిద్యుత్ పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి.ఎస్. సాగర్ , ఎస్ యు సి ఐ నెల్లూరు జిల్లా నాయకులు బసవరాజు తదితరులు ప్రసంగించారు. ఈ 'ప్రతిజ్ఞా దినం' కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు ఎం మోహన్ రావు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, ఐద్వా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ, అరిగెల రమమ్మ, కత్తి పద్మ, ఎస్.వరలక్ష్మి, సిపిఐ నాయకులు సిరాజ్, రమణయ్య,సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు రాంబాబు వామపక్ష నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

నెల్లూరు రూరల్ : కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరి తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి ఆధ్వర్యంలో విద్యుత్ భారాలను నిరసిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఎంవి రమణ, యడవల్లి రమణయ్య, అనిల్, జానా లక్ష్మీప్రసాద్, శ్రీపతి వెంకయ్య పాల్గొన్నారు.

ఉలవపాడులో..

నెల్లూరు రూరల్లో

ప్రజాశక్తి -గుడ్లూరు : విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గుడ్లూరు లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ దినం పాటించి విద్యుత్తు చార్జీలకు వ్యతిరేకంగా ప్రదర్శన గురువారం జరిగింది. పెంచిన ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు చార్జీలు విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఇంకా సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య మాట్లాడారు. నాయకులు దామ కృష్ణయ్య, కొట్టే వెంకయ్య జి మల్లికార్జున ఐద్వా గుడ్లూరు మండలం అధ్యక్షురాలు సుంకర విజయలక్ష్మి వెంకటమ్మ మల్లేశ్వరి మరియమ్మ నేలటూరి తిరుపాలు ఎస్కే బుజ్జి పోట్లూరు రామచంద్రయ్య వల్లెపు కొండయ్య రాపూరు మాల్యాద్రి ఎస్ కే బుజ్జి భాష మహేంద్రపాల్గొన్నారు.

కందుకూరులో..

ఉలవపాడు వామపక్షాల ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలో విద్యుత్ పోరాట అమరవీరులు రామకష్ణ , విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వామి లకు ఘనమైన నివాళులు అర్పించారు. అమరవీరుల ప్రతిజ్ఞ దినంగా పాటిస్తూ ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ ప్రజలపై విద్యుత్ భారాలను వెంటనే తగ్గించాలన్నారు. సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ నాయకులు కత్తి సుజాత, సిపిఎం నాయకులు వీసం. విజయ్ కుమార్, ఎం లలితమ్మ, మల్లవరపు అంకమ్మరావు, శ్రీను,సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కందుకూరు : 2000సంవత్సరంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్బాగ్ వద్ద ప్రభుత్వ దమనకాండ కు బలి అయినా అమరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ప్రజల కోసం ప్రాణాన్ని త్యాగం చేసి అమరులయ్యారని వారి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. గురువారం కందుకూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి గౌస్ బాషా, న్యూ డెమోక్రసీ నాయకులు కె నాంచార్లు ఆధ్వర్యంలో అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞను వామపక్ష నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, సీపీఐ న్యూ డెమోక్రసీ నాయకులు ఆనంద మోహన్, డి రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, నత్త రామారావు,దుర్గాప్రసాద్, ఉప్పుటూరి మాధవరావు, ఆదినారాయణ, కోటేశ్వరరావు, బాల బ్రహ్మచారి, డి మాలకొండ రాయుడు, ఎస్‌కె మల్లికా,పద్మ, టి వెంకట్రావు,అల్లూరి చంద్ర,హరి పాల్గొన్నారు.

గుడ్లూరులో..

పిఎసిఎస్ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు, సభ్యులుగా పొట్టేళ్ల రామయ్య, చాంద్ కాసిం, గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఎంఎల్ఎ కురుగుండ్ల రామకృష్ణ, తవెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణయ్య, డిసిసిబి చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు యాదవ్, ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన చైర్మన్ మరియు సభ్యులు లతో ప్రమాణం చేయించారు. రాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల వాణి,దిలీప్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు వరిగొండ సురేంద్ర ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. గురువారం పట్టణంలోని మంచిరాజు వెంకట మురళీమోహన్ భార్య అపర్ణల పెద్ద కుమారుడు వంశీ కృష్ణ, భార్య హనుమత్ ప్రశాంతి, కుమార్తెలు దీత్య ఆర్యాహి, ధతి ఐనితి రూ 50000 కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు.

కుళాయి కనెక్షన్లు క్రమబద్ధీకరణ

నెల్లూరు కార్పొరేషన్ : డివిజన్లలో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కార్పొరేషన్ టిపిఆర్ఓ వాసు బాబు, ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు లు వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజి నీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష నిర్వహించారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : విభిన్న ప్రతిభావంతులకు మెరుగైన విద్యనం దించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎంఇఒ కార్యాలయంలో గురువారం ప్రభుత్వం కందుకూరు నియోజ కవర్గంలోని విభిన్న ప్రతిభావంతుల కోసం మెడికల్ క్యాంపు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగుల విద్య అభివృద్ధికి భవితా సెంటర్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. కందుకూరు మండల ఎంఈఓ ఎంయన్‌కె శర్మ, కె సుబ్బారెడ్డి, నెల్లూరు జిల్లా సీఎమ్ఓ పెంచలయ్య, కోఆర్డినేటర్ ప్రసాదరావు, ఎమ్మార్వో లావణ్య ఎంపీడీవో రత్నజ్యోతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు ఉన్నారు.

విద్యుత్ కోతలపై ముందస్తు సమాచారం

ప్రజాశక్తి-నెల్లూరు : పారిశ్రామికవాడలు , ఇండస్ట్రియల్ పార్కుల వద్ద విద్యుత్ కోతలు విధించునప్పుడు పరిశ్రమల వారికి ముందస్తు సమాచారం విధిగా ఇవ్వాలని పారిశ్రామిక నష్టం జరగకుండా నివారించవచ్చని కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మీటింగ్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్. ఎం శివకుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు పావని ఉన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అక్రమాలకు చెక్ పెట్టవ చ్చునని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. వలేటి వారిపాలెం మండలంలోని తన స్వగ్రామైన బడేవారి పాలెం గ్రామంలో గురువారం ఉదయం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. తన స్వగ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా స్వయంగా కలవచ్చని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. తహశీల్దార్ నయీం అహ్మద్, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సింహాద్రి, పార్టీ నాయకులు పొడపాటి నరసింహం ఇంటూరి శంకరయ్య, కృష్ణ, గురజాల బెంజిమెన్, వలేటి లక్ష్మీనరసింహం, గుత్తా మహేశ్వర రావు ఉన్నారు.

కందుకూరు అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : జనాభా పెరుగుదలకు అనుగుణంగా కందుకూరు పట్టణంలో మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సెయింట్ పీటర్ స్కూల్ వరకు 1.70 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు వెడల్పు , సెంట్రల్ డివైడ్ ,74.50 లక్షల రూపాయలతో కోటారెడ్డి నగర్ వద్ద గల హీరో షోరూం వద్ద నుండి వాసవి నగర్ కల్వర్టు వరకు సి.సి కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అధికారులు పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ కె.అనూష, మున్సిపల్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు , చదలవాడ కొండయ్య, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నజీర్, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, రావి వెంకటేశ్వర్లు, మహర్షి శ్రీను, షేక్ సలాం, షేక్ రూబీ, కల్లూరి శైలజ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్న, చనమాల శ్రీధర్, సుదర్శి శ్యామ్, షేక్ మూస, చుండి అక్కయ్య, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, గొంది నర్సింగరావు, అత్తంటి శ్రీహరి నాయుడు కొత్తూరి వెంకట సుధాకర్, వడ్డెళ్ళ వెంకట్రావు అశ్విని సుధారాణి, కంసాని మయూరి, ఎస్తేరమ్మ ఉన్నారు.



'ఉల్లాస్ అక్షర ఆంధ్ర'పై సమీక్ష

కార్పొరేషన్ : నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించాలని కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి సచివాలయ కార్యదర్శులకు సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సచివాలయ వార్డు ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెస్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ మస్తాన్ రెడ్డి, సూపర్వైజర్ లు రాజశేఖర్, కష్ణ కిషోర్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బలహీనవర్గాల స్నేహశీలి 'కట్టా'

ప్రజాశక్తి-కందుకూరు : బహుజనోద్యమ నేత బడుగు బలహీన వర్గాల స్నేహశీలి కట్టా. వెంకట నారాయణ11వ వర్ధంతి కార్యక్రమం అంబేద్కర్ అథ్లెటిక్ అండ్ డ్రమటిక్ అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ,ధమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం గురువారం జరిగింది. దళిత, బహుజన, విప్లవ, వామపక్ష ప్రజా సంఘాలా నాయకులు పాల్గొన్ని మాట్లాడారు. కట్టా వెంకట నారాయణ తన జీవితాంతం ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యత కోసం కృషి చేశారని కొనియాడారు. గేరా.చిరంజీవి, రావులకొల్లు. బ్రహ్మానందం, గాండ్ల హరి ప్రసాద్, కళ్ళగుంట. మోహన్ రావు, డి.సి. హెచ్ మాల కొండయ్య, శ్రీరామ మాలకొండయ్య,షేక్. ఆషీఫ్ ఉద్దీన్,గంటెనపల్లి సూర్య నారాయణ, రేణమాల అయ్యన్న ,చనమాల బ్రహ్మయ్య,కందిపాటి కష్ణారావు ఉన్నారు.

కార్లు, బంకులను తగులబెట్టిన దుండగలు

కందుకూరు : పట్టణం తూర్పు సాలెపాలెంలో గురువారం తెల్లవారుజామున రెండు కార్లు, బంకును గుర్తు తెలియని దుండగులు తగులబెట్టారు.ఓ ఇంటి బయట పార్కింగ్ చేసి ఉన్న కార్ల ను గుర్తు తెలియని దుండగులు తగలపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది.దీనిలో ఒక కారు(ఎపి39ఎఫ్ 6464) సగ కాలిపోయింది.మరో కారు కొంతబాగం కాలిపోయింది.కార్ల పక్కనే అగ్గిపుల్లలు కూడా పడిఉన్నాయి .బాధితుడు నరేష్ వివరాల మేరకు గురువారం వేకువ జామున 3.30గంటల సమయంలో ఏదో శబ్దం వినిపించడంతో బయటకి వచ్చి చూడగా కార్లలో మంటలు రావడంతో నీళ్ళు చల్లి మంటలు అర్పినట్లు తెలిపారు.నరేష్ కారు సగ భాగం కాలిపోయినట్లు తెలిపారు. కారు కి ఇన్సూరెన్స్ కూడా ఇటీవలే పూర్తినైనట్లు తెలిపారు.పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమాచారం తెలుసుకున్న కందుకూరు పట్టణ ఎస్సై శివ నాగరాజు సంఘటనాస్థలాని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PASSPORT LOST

I, **RAJAVARAPU SAI KRISHNA SWETHA**, D/o. **SUBRAMANYAM**, Residing at Iskapalem Vill, Venkatachalam (M), SPSR Nellore Dt, AP. I have lost my Passport bearing No. **N3099722**, Issued at Hyderabad. While I was travelling from Iskapalem to Nellore. If anyone found please inform at the above address.

CHANGE OF NAME

I, SYED GULIAR BEGUM (Old name), Resident at D.No.20-4-597, Mansoor Nagar, Kotamitta, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

SYED GULIAR BEEBI
(New name)
W/o. SYED BASHAMOHIDDIN.

మెగా డిఎస్‌సి ఫలితాలలో

సత్తాచాటిన 'స్ఫూర్తి' విద్యార్థులు

20 మందికి పైగా ఉద్యోగాలు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

మెగా డిఎస్‌సి ఫలితాలలో నెల్లూరు నగరంలోని స్ఫూర్తి కోచింగ్ సెంటర్ విద్యార్థులు సత్తాచాటారు. ఈ మేరకు అత్యుత్తతమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను ఆ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎల్ పద్మయ్య, కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు ఎల్. వెంకటేశ్వర్లు గురువారం మీడియాకు వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. పిజిటి విభాగంలో ఎ. నాగ శ్రీ వల్లి (హెచ్ నెంబర్ MDSC 0047452) గుంటూరు జిల్లా) 89.31 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. అదే విద్యార్థి స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్సలో ప్రథమ ర్యాంకు సాధించారు. అదేవిధంగా గనమల సురేఖ (MDSC 1522949 , చిత్తూరు జిల్లా) 88.90 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించింది. టి. హనుమంతరావు (MDSC 0119400, నెల్లూరు జిల్లా) 83.3 మార్కులతో జిల్లా స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించారు. డి సునీత (MDSC 0042749, ప్రకాశం జిల్లా) 84.55 మార్కులతో జిల్లా స్థాయిలో 8వ ర్యాంకు సాధిం చారు. బి గిరీష్ (MDSC 125692, నెల్లూరు జిల్లా) 79.69 మార్కులతో జిల్లా స్థాయిలో 9వ ర్యాంకు సాధించారు. ఇంకా మ్యాథ్స్ విభాగంలో సుజాత, మాధవి, దివ్య భారతి, మొత్తం 20 మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించారని డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్‌సి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఫ్యాకల్టీ సిబ్బందికి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎల్ పద్మయ్య, గౌరవ సలహాదారులు ఎల్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

విజయ సంకేతం చూపుతున్న 'స్ఫూర్తి'విద్యార్థులు, చిత్రంలో డైరెక్టర్ ఎల్ పద్మయ్య, గౌరవ సలహాదారులు ఎల్. వెంకటేశ్వర్లు

'నలంద'లో గణేష్ ఉత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు బాలాజీ నగర్ లోని నలంద పాఠశాలలో వినాయక చవితి సంబరాలు జరుపుకున్నారు. గణేష్ వేడుకల్లో నలంద సంస్థ చైర్మన్ ఎండి మజాహర్ పాల్గొని పండుగ విశిష్టతను గురించి వివరించారు.పండుగు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు రెడ్డి, హెచ్ఎం హేమలత, ఉపాధ్యాయులు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వ్యకాస. కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులను విస్మరిస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతీయ కమిటీ మహాసభను బుచ్చిరెడ్డిపాలెం వ్యవసాయ కార్మిక కార్యాలయంలో ఆలూరు కిష్టయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళ పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కీలకంగా ఉండి చెమటోడ్చి తిండి గింజలు పండించి దేశానికి వెన్నుముకగా నిలిచిన వ్యవసాయ కార్మికులను విస్మరించి కార్మికుల గురించి పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వాలు లేవని వాపోయారు. బడ్జెట్లో నిధులు తగ్గించి వ్యవసాయ కూలీల కడుపు కొడుతున్నారన్నారు. అదేవిధంగా కేరళ మాదిరిగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 60 ఏళ్ల పైబడిన ప్రతి కార్మికుడికి చట్టబద్ధంగా పెన్షన్ వచ్చే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ ఐదవ తేదీ కొడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న వ్యకాస జిల్లా అధ్యక్షులు వెంకమరాజు

నూతన కమిటీల ఎన్నిక

బుచ్చిరెడ్డిపాలెం మండల వ్యవసాయ కార్మిక నూతన కమిటీని 17 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా తాటి బోయిన నారాయణ, తంబి రమణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి విస్సా మను స్వామి, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, గరికపాటి సురేష్, మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

ఉదయగిరిని జిల్లా చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: రాష్ట్రంలో అన్నింటా వెనకబడివున్న ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్నిప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందాలంటే ఉదయగిరిని జిల్లా చేయడం ఒక్కటే మార్గమని నెల్లూరు జిల్లా కలెక్టరు ఓ. ఆనంద్ కు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ గురువారం కలెక్టరు కార్యాలయంలో కలిసి కోరారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయ సేకరణకు రాష్ట్ర మంత్రి వర్గ ఉపసంఘం శనివారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా తమ విన్నపాన్ని వారికి తెలపాలని ఉద్యమ నాయకులు కలెక్టరును కోరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకులు ఎండి ఖాజా, వి.శ్రీ రామచంద్ర మూర్తి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల పురోగతిపై శిక్షణ

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలో పంచాయతీ పురోగతి సూచికలపై గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అధ్యక్షురాలు పి. సంపూర్ణమ్మ పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలోకి నడిపించడానికి ఈ శిక్షణ కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలలో తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో గ్రామపంచాయతీలు శ్రద్ధ వహించాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పురోగతి సూచికలు సంబంధించి మండల స్థాయిలోని 13 శాఖల నుంచి మొత్తం 116 సూచికలకు సంబంధించి పాయింట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తిరుపతయ్య, నరసింహులు, డిజిటల్ అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన సిఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఆత్మకూరులో వున్న 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కూడా 250 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రులను అన్నివిధాలా అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.

భవన నిర్మాణాలకు రూ.12.80కోట్లు నిధులు

రాష్ట్రంలో గ్రామపంచాయతీ బలోపేతంపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దష్టించారని మంత్రి ఆనం చెప్పారు. జిల్లాలోని 40 గ్రామపంచాయతీలకు నూతన భవనాలను డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క గ్రామపంచాయతీ భవనానికి రూ. 32 లక్షల చొప్పున జిల్లాలో సొంత భవనాలు లేని గ్రామపంచాయతీలకు 12.80కోట్లు నిధులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంజూరు చేయడం పట్ల మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 50కోట్లను కూడా డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు మంత్రి ఆనం చెప్పారు.

వ్యాయామం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని అలవర్చుకోవాలని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి మల్లికార్జున్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కొత్తూరు గ్రామంలో రన్ ఫర్ ఫిట్నెస్ అను నినాదంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని అలవర్చుకోవాలన్నారు.

గురువుకు సన్మానం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని నరసాపురం ఎం.వి.ఆర్.ఆర్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న షేక్ ముజీర్‌ను వారి శిష్యులు సుబ్రహ్మణ్యం, రహీమున్నీసా, ప్రశాంత్ లు ఘనంగా సన్మానించారు. తమ గురువు కఠోర శ్రమతో తమను కూడా వ్యాయామ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దినందుకు తమ గురువు షేక్ ముజీర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గురువు ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఎన్నో పోటీలలో పాల్గొని పథకాలు సాధించామని. తమ గురువు మార్గదర్శకతతో నేడు వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించామన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో ముజీర్ సార్ నిలిపారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి ఆనంను కలిసిన జిల్లా ఉద్యమ నేతలు

ప్రజాశక్తి - ఉదయగిరి: ఉదయగిరి జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తోడ్పడాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం నెల్లూరులో తన ఇంటి వద్ద ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు కలిసి కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘం జిల్లా పర్యటనలో తమ అభ్యర్థనను వారికి విన్నవించాలని తెలిపారు. నాన్ డెల్టాగా ఉన్న తమ ప్రాంతం అనాదిగా నిరాదరణకు గురయి వెనకబడి పోయిందని తెలిపారు. జిల్లా అయితే తమ ప్రాంతం నిరంతర ప్రభుత్వ జిల్లా యంత్రాంగ పర్యవేక్షణలో అభివృద్ధి బాట పట్టగలదని కోరారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ మాదాల జానకిరాం ఉదయగిరి శాసన సభ్యుడుగా ఉన్నప్పటి నుంచి మీ ప్రాంత ప్రజలు ఉదయగిరి జిల్లా కావాలని కోరుతున్నారని, రెవిన్యూ డివిజన్ కూడా కాలేదని, మంత్రివర్గ ఉపసంఘం దష్టికి తీసుకెళతానని మంత్రి సమాధానమిచ్చి స్పందించారన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి ఖాజా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణా రెడ్డి, ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం వ్యవస్థాపకులు వి. రామచంద్రమూర్తి, ఎం. బాలకష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను నిరసిస్తూ 'ప్రతిజ్ఞ'

ఆత్మకూరులో

బుచ్చిలో

కావలిలో

తాళ్లూరు మాల్యాద్రి ఆధ్వర్యంలో

మర్రిపాడులో

ఉదయగిరిలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000 ఆగస్టు 28వ తేదీన విద్యుత్ సంస్కరణకు, మరియు పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా అప్పటి రాజధాని హైదరాబాదు లోని బషీర్ బాగ్ వద్ద జరిగిన ఉద్యమంలో ఉద్యమకారులపై జరిపిన కాల్పుల ఘటనకు నిరసనగా గురువారం ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు... విద్యుత్ బిల్లులకు వ్యతిరేకంగా ఆరోజు జరిపిన విద్యుత్ ఉద్యమం 25 ఏళ్లపూర్తయిన సందర్భం గా ఆనాటి పోలీస్ కాల్పులలో అమరులైన బాలస్వామి, రామకష్ణ, విష్ణువర్ధన్ లను స్మరిస్తూ వారి బలిదానానికి వృథా పోనివ్వమంటూ వారిని కీర్తిస్తూ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు శివప్రసాద్,ఆత్మకూరు పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి డేవిడ్ రాజు, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, ఆవాజ్ కమిటీ నేత యస్దాని, సిపిఎం నేతలు నాగేంద్ర, వాగాల శ్రీహరి, జిలాని, రమణయ్య, మస్తాన్, నరసింహులు, కొండా లక్ష్మమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు ఖాదర్ బాషా పాల్గొన్నారు..

ప్రజాశక్తి - ఉదయగిరి

పెంచిన ట్రూ ఆఫ్ ఛార్జీలు సర్దుబాటు చార్జీలు, విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ కుర్రపల్లి కాశినాయన సెంటర్లో భారీగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు, నాయకులు, పందిల్ల వెంకటేశ్వర్లు, మస్తాన్ రెడ్డి, నాయబ్, నాగరాజు, అధిక సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు. పెంచిన ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి.

ప్రజాశక్తి బిట్రగుంట

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ టు ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని సి,పి,ఎం, జిల్లా కమిటీ సభ్యులు రెహనా బేగం పేర్కొన్నారు. విద్యుత్ పోరాట అమరవీరుల స్మరించు కుంటూ బోగోలు సిపిఎం కార్యాలయంలో గురువారం బోగోలు మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు ఎస్కే బాదుల్లా , విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య ,సిఐటియు మండల ఉప అధ్యక్షులు ఎస్.కె అన్వర్ భాష , కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు,రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు నూరుద్దీన్ , సిహెచ్ రవి ,ఎస్, కే అహ్మద్ ,షేక్ బాషా, పి శ్రీనివాసులు, సిఐటియు కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000 ఆగస్టు 28వ తేదీన విద్యుత్ సంస్కరణకు, మరియు పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా అప్పటి రాజధాని హైదరాబాదులోని బషీర్ బాగ్ వద్ద జరిగిన ఉద్యమంలో ఉద్యమకారులపై జరిపిన కాల్పుల ఘటనకు నిరసనగా గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈసం దర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో విద్యుత్ పోరాట అమర వీరులను స్మరించుకుంటూనివాళు లర్పించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి రహంతుల్లా రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

ఆగస్టు-28-2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహిద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అశువులు బాసిన అమరవీరులు రామకృష్ణ, విష్ణు వర్ధన్, బాలస్వామిలకు గురువారం వామపక్ష పార్టీల కార్యకర్తలు ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యమ అమరవీరులారా! ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశం ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మీకు మా విప్లవ జోహార్లు! మీ త్యాగాలను వృథా కానివ్వమన్నారు.కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శిపసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు దమ్ము దర్గా బాబు, శ్రీ విముక్తి సంఘటన నాయకులు ఎల్. శ్యామల, సిపిఎం నాయకులు వై కృష్ణమోహన్, బి. కృష్ణయ్య, సిపిఐ నాయకులు పి. బోస్, వెంకటేశ్వర్లు, మాజీ ఉపాధ్యాయ నాయకులు గురునాథ శర్మ తోపాటు వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసుకొని రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పులి గండ్ల శ్రీరాములు కోరారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లకు సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వమే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి కారు పంట అయిన వెంటనే రెండవ కారు పంటను వేసుకునేందుకు నాయకులు,అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు సంతోషంగా రెండవ కారు పంటను వేసుకొని పంట చేతికి వచ్చే సమయంలో తాము పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నాయకులను, అధికారులను కోరినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా ప్రభుత్వం మిల్లర్లతో లాలూచీపడి రైతులకు అన్యాయం చేస్తుందన్నారు . వెంటనే కూటమి ప్రభుత్వ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సిపిఎం తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, సీనియర్ సిపిఎం నాయకులు జానకిరామయ్య, బిల్లా రఘురామయ్య, పుత్తేటి మల్లికార్జున వ్యవసాయ మండల కార్యదర్శి, గరికపాటి సురేష్ వ్యవసాయ మండల కమిటీ సభ్యులు , సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వినపతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

వికలాంగులకు పింఛన్లు అందజేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు నియోజకవర్గంలో అర్హులైన వికలాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎంపీడీఓలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధివంచితులైన వికలాంగుల పట్ల మానవతా ధ్రుక్పదంతో ఉండాల్సింది బదులు వారిని తీవ్రంగా వేధిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష పింఛన్లను తొలగించడం అత్యంత అన్యాయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి , వాసి పల్లి లక్ష్మిరెడ్డి , గడ్డం శ్రీనివాసులు రెడ్డి , రఘురామిరెడ్డి , సర్పంచులు ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బొడ్డు గిరి నాయుడు , తోడేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా దానం గొప్ప..

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల అభివృద్ధి అధికారి అప్పాజీ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులు టి వెంకటేశ్వర్లు తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా 100 రోజులలో తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. మండల స్థాయిలో 1492 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించామని ఈ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు మండల స్థాయిలో 149 మంది వివోఏలను నియమించడం జరిగిందని ఒక్కొక్క వివో ఏ కు పదిమంది చొప్పున కేటాయించామన్నారు .ప్రతిరోజు 5 గంటల నుండి ఏడు గంటల లోపల ఒక గంట పాటు వీరికి అక్షరాభ్యాసం చేయాలని తెలియజేశమన్నారు. ఈ ఉల్లాస్ కార్యక్రమంలో 14 సంవత్సరముల నుండి 60 సంవత్సరాల లోపు వారికి విద్యాభ్యాసం చేయుటకు ముందుకొచ్చిన వివోఏ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి లు, రిసోర్స్ పర్సన్ ఎండి కరీముల్లా, వయోజన విద్య కోఆర్డినేటర్ అంకారావు , ఏపిఎం పాల్గొన్నారు.

ఎంఎల్ఎను దూషిస్తే ఊరుకోం

ప్రజాశక్తి-కావలి.

కావలి ఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డిగురించి ఇష్టారీతిన మాట్లాడితే ఊరుకోబోమని కావలిపట్టణ ముస్లిం మైనారిటీ నేతలు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. గురువారం కావలి పట్టణంలోని షాదీ మంజిల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ నేతలు ఆగ్రహంవ్యక్తం చేస్తూ వైఎస్ఆర్‌సీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి ముస్లిములకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడన్నారు. ఎప్పుడైనా ముస్లిం సోదరులకు సమస్య వస్తే ముందుగాస్పందించి పరిష్కారం చూపే వ్యక్తి ఆయనే అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిలు కావలి రాజకీయాల్లో జోక్యం చేసుకో వడం తగదన్నారు. సమావేశంలో ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీం, అన్సర్, అర్షియా బేగం, ఖమర్ బాబు, ఫిరోజ్, రఫీ, రసూల్, మన్సూర్, ఆశిఫా, పర్వీన్ జానీ, అజ్మల్, అల్తాఫ్, ఎస్దాని, ఇమ్రాన్, మహబూబ్ బాషా,పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఏఎస్ పేట మండలానికి సంబంధించిన టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు పలువురు బాధితులకు చెక్కులు అందజేశారు. సుమారు 10 లక్షల ఒక వెయ్యి 311 రూపాయలను, నెల్లూరు క్యాంపు కార్యాలయంలో అందుకోవడం జరిగింది. అనంతరం రమేష్ నాయుడు మాట్లాడారు..

అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీకి చెందిన రావినూతల ప్రవర్ష పుట్టినరోజు సందర్భంగా తడనూతల గ్రామం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఆదరణ కేంద్రం లోని అనాధలకు అల్పాహారం, రొట్టెలు, పండ్లును బి ఎం ఆర్ యువసేన అధ్యక్షుడు సమీవుల ఆధ్వర్యంలో అందజేశారు. యువసేన అధ్యక్షులు సమీవుల్లా మాట్లాడుతూ ప్రవర్ష ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు ఎన్నో జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో మంచి చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు చేసి అనాధలకను ఆదుకోవాలని తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం 5 వ వార్డుపరిధిలోని వెంగాయగారిపాలెం వద్ద మండల న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈసదస్సు లోమైనర్ వివాహాలు, చట్టరీత్య నేరం అని, దాని వల్లఆరోగ్యసమస్యలు వస్తాయని, కుటుంబాలలో అవగాహనా లోపాలు సంభవిస్తాయన్నారు. ప్రభుత్వం వారు నిర్ధేశించిన కనిష్ట వివాహ వయస్సు 18 సం. లు అని,బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, బాల కార్మిక చట్టాలు అనే అం శాలపై కావలి మండల న్యాయాధికారిక సంస్థ చైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబెర్ న్యాయవాది ఐ. సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ యం. మాలకొండారెడ్డి,అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించారు. , ఈ కార్య క్రమంలో ప్రసూనమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

:మండలం పాతాళపల్లి గ్రామానికి చెందిన ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమం లో భాగంగా కలెక్టర్ ఓ ఆనంద్, ఎన్జీవోలు పి4 కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ప్రతి ఎన్జీవో నిరుపేద కుటుంబాలకు అవగహన కల్పించి, కుటుంబాలను దత్తత తీసుకుని వారికి సహాయ సహకారం అందించాలని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ సూచనల ప్రకారం మండల పరిధిలోని ఐదు గ్రామాలలో పి4 కుటుంబ సభ్యులకు సహాయపడాలని నిర్ణయించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ కానగల వెంకట రమణయ్య తెలిపారు

రసూల్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపాలిటీలో ఉద్యోగి,రసూల్ (53) రోడ్డు ప్రమాదంలో బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం కావలి మున్సిపాలిటీ కార్యాలయంలో రసూల్‌కు సంతాప సమావేశం ఏర్పాటు చేసి, 2 నిముషాలపాటు మౌనం పాటించారు. అయన మృతి తీరని లోటని, మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, మేనేజర్ ఫణికుమార్, డిఇ. సాయిరాం, మెప్మా సి.ఎం.ఎం. భారతి, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం.

ప్రజాశక్తి-బిట్రగుంట:

ప్రజలు పర్యావరణాన్ని కాలుష్యాన్ని కాపాడేందుకు మట్టి వినాయకుని ప్రతిమలతో పూజిద్దామని రామస్వామి పాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లేళ్లపల్లి వెంకట కిషోర్ బాబు పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీ కోదండరామ స్వామి దేవస్థానం నందు మట్టి వినాయక ప్రతిమలను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులకు ఉచితంగా అందజేశారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి అనంతసాగరం: మండలంలోని లింగంగుంట గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంగుంట్ల కాలనీ కి చెందిన మంగళ వీర రాఘవులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వినాయక చవితి పండుగ ఉత్సవాలు నగర వ్యాప్తంగా నేత్రా నందంగా నిర్వహిస్తున్నారు. పురవీధులలోని కూడళ్ళలో శ్రీ విజ్ఞేశ్వరస్వామి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో, వివిధ దేవతా మూర్తులను పోలిన అవతారాలతో గణనాధుని విగ్రహాల ప్రతిమలను ఏర్పాటు చేశారు. అబ్బుర పరిచేలా కోటమిట్ట (శ్రీకష్ణదేవరాయ సెంటర్) లో నవగ్రహాల నడుమ గణనాథుడు, శేష వాహనంపై, మూషికంపై, వినాయకస్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు. నగరంలోని పలుచోట్ల నిర్వహించారు.

ప్రజాశక్తి-కావలి.: వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బుధ, గురు వారాల్లో పలు ఆలయాల్లో, వినాయక విగ్రహాల వద్ద జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ వీధిలోని కమల గణపతి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.. స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

ఉభయకర్తలుగా ముస్లిం కుటుంబం

ప్రజాశక్తి-ఆత్మకూరు :

పట్టణంలోని 14వ వార్డు నారాయణరావుపేట ప్రాంతంలో నెలకొల్పిన వినాయక విగ్రహ పూజలో ఉభయకర్తలుగా ముస్లిం కుటుంబం పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ ప్రాంతంలో నివసించే ప్రభుత్వ టీచర్ అయిన మస్తాన్ ఈ ప్రాంత వాసుల కోరిక మేరకు వినాయక చవితి పండుగ కోసం వినాయక విగ్రహాన్ని సొంత ఖర్చులతో అందించారు. అలాగే వినాయక స్వామి పూజ కార్యక్రమంలో మస్తాన్, ఆయన సతీమణి మోబీన దంపతులు పూజలో ఉభయకర్తలుగా కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వారి సొంత ఖర్చులతోనే పూజా సామాగ్రి, తీర్థప్రసాదాలు మిగిలిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

:మండలంలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ నిమిత్తం సమగ్ర శిక్ష నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 30న ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిం చబడుతుందని ఎంఇఒ 1 జ్యోతి, ఎంఇఒ 2 సాయి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ క్యాంపునకు ఆరు నుండి 17 సంవత్సరాల లోపు వికలాంగ విద్యార్థులు అర్హులని, వీరికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉపకారణాలను అందజేస్తారని తెలిపారు. ఈ శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలిటంకో సంస్థ ద్వారా వినికిడి యంత్రాలు, వీల్ చైర్, సిపి చైర్, రొటేటర్స్, ఎం ఆర్ కిట్, బ్రెయిలీ కిట్ మొదలైన ఉపకరణాలు అందజే యపడతాయని తెలిపారు.

తెలుగును పాలనా భాషగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి :తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు.

CHANGE OF NAMES

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, మూలాపేటలో నివశిస్తున్న Shaik Sartaj భార్య Shaik Sajida Bhanu విన్నపం మేరకు అందరికీ తెలియజేయడం ఏమనగా సదరు Shaik Safiya Bhanu సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ డిల్లీ వారి పాచ్ కమ్ మార్క్స్ స్టేట్‌మెంట్‌లో తన పేరు Shaik Safiya Banu అని తప్పుగా నమోదు కాబడినదని సదరు తప్పును Shaik Safiya Bhanu గాను, తన తల్లిగారి పేరును Shaik Sajida Banu అని తప్పుగా నమోదు కాబడినదని సదరు తప్పును Shaik Sajida Bhanu గాను, తన తండ్రి గారి పేరును Shaik Sartaz అని తప్పుగా నమోదు కాబడినదని సదరు తప్పును Shaik Sartaj గా సవరించమని కోరుతూ సదరు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఢిల్లీ వారిని కోరుచున్నారు. పై విషయాలలో ఎవరైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నయెడల వారు సరైన రుజువులతో ఈ ప్రకటన వెలుబడిన తేదీ నుండి పది రోజులలో తెలుపవలెను.

Shaik Sajida Bhanu భర్త **Shaik Sartaj**
మూలాపేట, నెల్లూరు రూరల్ మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **83094 18143**

ప్రకటన

నా క్లయింటు అయిన **బొబ్బా రామిరెడ్డి,** తండ్రి **బొబ్బా కోటి రెడ్డి,** నివాసం డోర్ నెం.27-4-1006/5, 2వ వీధి, జగదీష్ నగర్, చిల్డ్రన్స్ పార్క్ ఏరియా, నెల్లూరు సిటీ. అను వారు ఇచ్చిన వివరముల మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా : - నా క్లయింటు **29-1-2008 తేదీన** కొనుగోలు చేసిన 37 1/2 అంకణముల **విక్రయ పత్రం డోర్ నెం.711/2008,** నా క్లయింట్ ఎం.ఆర్.ఓ ఆఫీస్, నెల్లూరు అర్బన్ పని నిమిత్తం పోయి ఆయన యొక్క ఒరిజినల్ డాక్యుమెంటు చూసుకొనగా కనిపించలేదు. పై డాక్యుమెంటు ఎవ్వరికైన కినిపించిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయవలసినదిగా కోరుకుంటున్నాము.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరు బిట్-1, కొత్తూరు గ్రామం, ప్లాట్ నెం.1065, విస్తీర్ణం 37 1/2 అంకణములు లేక 300 చ॥గ॥లు ఖాళీ స్థలం, సర్వే నెం.2229-2, 2230-2, 2231-3, 2235-2, 2236, 2237, 2238/1, 2239/1, 2240/1, 2241, 2242/2 ఇండ్ల నివాస స్థలము ప్లాట్లుగా విభజించిన లే అవుట్ ప్లాట్ ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** నెం.1064 ప్లాటు, **పడమర :** నెం.1054 ప్లాటు, **ఉత్తరం:** నెం.1066 ప్లాటు, ఈ హద్దులలోని 37 1/2 అంకణములు లేక 300 చ॥గ॥ల ఖాళీ స్థలమున్ను, యావత్తు యీజ్‌మెంటు హక్కులతోటి.

కె.కొండయ్య, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The 1st Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 58 / 2025

Yandapalli Chandraiah - Petitoner
Vs
1. Thunga Amar
2. Gurram Mallikarjuna
3. Yerragangu Ramesh
4. K.V.Narayana Rao
5. Itha Kondala Rao
6. Pabbisetty Narayana
7. Pabbisetty Sreedevi
8. Mocharla Madhusudhan Reddy
9. Kappa Srirama Raju
10. Narra Mallikarjun Reddy
11. Morla Maheswara Rao
12. Kumaramma
13. Challa Padmamma
14. Asanapuram Muni Raja
15. Gogula Bhaskar - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Yandapalli Chandraiah** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 58/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 3-11-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఆర్.ప్రవీణ
ఎం.మాధవి
వై. రాజేశ్వరి
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of The Hon'ble Principal District Judge : Nellore
G.O.P.No. 416/2025

(In The matter of Estate of the Minors Sri Chebrolu Mokshaygna, S/o Chebrolu Taraka Ramu, aged 15 years, student, residing at Main Road, Ankamma Temple, Mypadu Village, Indukurupeta Mandal, SPSR Nellore District.)
Smt. Chebrolu Vijaya,
W/o Late **Chebrolu Taraka Ramu,**
aged 36 years, House Wife, Residing at Main Road, Ankamma Temple, Mypadu Village, Indukurupeta Mandal, SPSR Nellore District. (The petitioner being minor represented by his mother and natural guardian
Smt. **Chebrolu Vijaya**) - Petitioner
Vs.
Nil - Respondent

జనరల్ నోటీసు

పై నెంబరు పిటిషనరు **Chebrolu Vijaya** గారి మైనరు కుమారుడు అయిన **Chebrolu Mokshaygna** గారి తండ్రి అయిన **Chebrolu Taraka Ramu** మరణించినందున, తండ్రి పేరుతో ఉన్న ఆస్థిలో మైనరు కుమారుడు **Chebrolu Mokshaygna** కి రావలసిన 1/3 వ భాగమును తన చదువుల నిమిత్తము అమ్ముటకు తన తల్లిగారు అయిన **Chebrolu Vijaya** గారిని గార్డియన్‌గా నియమించమని మరియు అమ్మగా వచ్చిన మొత్తమును ఏదైనా నేషనల్ బ్యాంకులో డిపాజిట్ చేయమని పై కోర్టులో **G.O.P.No. 416/2025** పిటిషన్‌ను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తే17-9-2025** దిన వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** ఎవ్వరికైన ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది.

PROPERTY SCHEDULE

SPSR Nellore District, Nellore Registration District, Stonehousepet Sub- Registration, Nellore Municipal Corporation limits, Nellore Bit-II area, Sy.No. 339/1, 340/1, land is laid out as plots "Jakhirhussain Nagar Extension" area, Municipal Ward No.28, D.No. 580 near to plot No.16 of total extent of 13 ankanams or 104 Sq., Yds., of RCC roofed house **bounded by:- East :** house belongs to Shaik Nagoor Basha, **South:** Layout Road, **West:** Land belongs to Guvvada Srinivasulur, **North :** Land belongs to others, Within these boundaries, an extent of 13 ankanams or 104 Sq., Yds., of RCC roofed house building therein with all its easementary rights.

నుతేటి రమేష్ నాయుడు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.